## యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా..?





# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 24 డిసెంబర్ , 2025 | పేజీలు :08


## ఆర్థిక సంస్కరణల దిశగా దేశాన్ని నడిపిన మహా మేధావి పివి



### ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/ముత్తారం :** దేశాన్ని ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించిన మహా మేధావి పివి నరసింహారావు అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయపివి నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకుని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల దిశగా దేశాన్ని నడిపించిన దూర దృష్టి కలిగిన నేత పి వి అని, క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు తీసుకువెళ్లి, స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాలకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. బహు భాషావేత్త, పండితుడు, రచయితగా అనేక రంగాల్లో భారత మేధస్సుకు ప్రతీకగా నిలిచారన్నారు. పివి దూరదృష్టి సే వాభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందని, వారి ఆలోచనలు, ఆదర్శాలు మనందరికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కుడుదు ల వెంకన్న, విద్యుత్ సలహా మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ మ ండల శాఖ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్‌సిసెల్ నాయకులు మంథని సత్యం, మాజీ సర్పంచ్ ఉడ్నాల శ్రీనివాస్, నాయకులు పోలు శివ, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నా రు.

## జంగుబాయి ఉత్సవాలకు ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం / కెరమెరి :** కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో జనవరి 17 వరకు జరుగనున్న జంగుబాయి ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం కెరమెరి మండలం హట్టి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువ రాజ్ మర్మాట్, జిల్లా




అదనపు ఎస్పి చిత్తరంజన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, జంగుబాయి దేవస్థానం కమిటీ సభ్యులు, సర్పంచ్ ఆత్రం లక్ష్మ ణ్ లతో కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గి రిజనుల ఆరాధ్య దైవం జంగుబాయి ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలన్నారు. ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పారిశు ధ్యం, హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారీ నిరంతరం జరగాలని తెలిపారు. 24 గంటలు వైద్య శిబిరాల ఏర్పాటుతో పాటు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని సూ చి ంచారు. ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ నీటి సరఫరా, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్, రోడ్లకు ఇరువైపుల మొక్కలను తొలగించాలని తెలిపారు. అవాంచనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన పూజ సామాగ్రి పనులను సమన్వయంతో చేపట్టాలన్నారు. భక్తులు బస చేయడానికి రెండు షెడ్లు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు అధికారి కోటపరందోలిలోని జంగుబాయి దేవస్థానం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## రానున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామపంచాయతీ ఎన్నికల తరహాలోనే రానున్న రోజుల్లో జరగనున్న ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎంపిడిఒలు, ఎంపిఒలు సక్సెస్ మీట్ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ ఎన్నికల విధుల నిర్వహణ పట్ల ప్రతిదశలోనూ అధికారులుమొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరికి తగిన సలహాలు, సూచనలు అందిస్తూ జిల్లాలో ఎన్నికలను సజావుగా జరిగేలా కృషి చేసిన కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎప్పుడు కూడా సవాళ్లతో కూడుకుని ఉంటాయన్నారు. ఇదివరకే ఇవే ఎన్నికల విధులు నిర్వర్తించామని తేలికగా తీసుకోకుండా ఎప్పటికప్పుడు ఎన్నికల విధుల విషయంలో అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావలని, ప్రతి అంశాన్ని శ్రద్ధగా ఆకళింపు చేసుకుని అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. రానున్న ఎన్నికల విషయంలోనూ ఇదే స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డిపిఒశ్రీనివాస్‌రావు, జడ్పీ డిప్యూటీ సిఇఒ సాయన్న, పంచాయతీ కార్యాలయ ఎఒ రాజబాబు, డివిఎల్‌పిఒలు, ఎంపిడిఒలు, ఎంపిఒలు పాల్గొన్నారు.

# ఆనవాళ్ళు కోల్పోయిన పిల్ల కాలువలు

### తూటి పొదలు, పిచ్చిమొక్కలే కనిపిస్తాయి
### నిజాంసాగర్ డి 74 ప్రధాన కాలువ దుస్థితి



**ప్రజాపక్షం /నందిపేట్ :** ప్రభుత్వం సాగునీటి రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని, లక్షలాది రూపాయలు ఖ ర్చు చేస్తున్నామని చెబుతున్నా వాస్తవంగా అలా జరగడం లే దు. నందిపేట్‌కు వచ్చే నిజాంసాగర్ డి. 74 ప్రధాన కాలువ నే నిదర్శనం. నందిపేట్ మండలంలోని 12 గ్రామాలకు ఈ కాలువ ద్వారానీళ్లు అందుతాయి. ఎన్నో సంవత్సరాల క్రి తం నిర్మించిన ఈ కాలువ మరమ్మతులకు నోచుకోకపోవడ ం విడ్డూరం. నీటిపారుదల శాఖ పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. సాగునీళ్ళ పంట పొలాల వరకు రావాలంటే రై తులే డబ్బులు ఖర్చు పెట్టి కాలువలను శుభ్రం చేసుకుంటున్నారు. ప్రధాన కాలువ నుంచి గ్రామాలకు వచ్చే కాలువ లు, పంట పొలాలకు వెళ్లే కాలువలు రైతులే చేయించుకోవాలని,ఎఇప్రవీణ్ చేతులు ఎత్తివేశారు. దీంతో రైతులు ఎకరాని కి రూ. 300 నుంచి 400 వరకు జమచేసి ప్రొక్లిన్‌తో శుభ్రం చేయించుకొని పొలాలు పారించుకుంటున్నారు. ప్రధాన కా లువకు ఉన్న తూములు, తలుపులు విరిగిపోయి నీళ్లు వృథా పోతున్నాయి. ఎప్పుడో ఒకసారి తూములు రిపేరు చేయించారు. ప్రస్తుతం ప్రధాన కాలువ పిచ్చిమొక్కలు, తూటి పొ దలు ఇసుక మేటలతో నిండిపోయింది. ఈ కాలువ ద్వారా సుమారు 30,40 వేల ఎకరాలకు నీరందిస్తుంది. ప్రతి ఖ రీఫ్, రబీ పంటలకు నీళ్ళు అందించే ఈ ప్రధాన కాలువకు నందిపేట్ మండలంలోని ఉమ్మెడ, కొండూరు సమీపంలోగ ల గుత్ప ఎత్తిపోతల పథకం నుండి గుత్ప గ్రామంలో గల ఖ జానా చెరువులోకి నీళ్లు చేరుతాయి. అక్కడినుండి ఆర్మూర్, మాక్లూర్, నందిపేట్, మండలాల పంట చేనులకు చేరుతా యి. అదేవిధంగా గుత్పచెరువు నుంచి నిజాంసాగర్ ప్రధాన కాలువ గుండా గ్రామాల చెరువులకు వెళతాయి. గాలిబ్‌నగర్ నుంచి నందిపేట్ వరకు ఉన్న ప్రధాన కాలువ అధ్వాన్నంగా మారింది. వదిలిన నీళ్ళు పిచ్చి మొక్కలు, ఇసుక మేటలు దాటుకుంటు రావాలంటే రెండురోజులు పడుతుంది. పిల్ల కాలువలు పూడిక చేరడం, శిథిలావస్తకు చేరడం, కొందరు రైతులు తమ పొలాలలో కలుపుకోవడంతో చివరి ఆయకట్టు వరకు నీళ్లు చేరాలంటే ముప్ప తిప్పలు పడాలి. ఖరీఫ్‌లో చివరిదశలో వర్షాలులేకున్నా రబీలో కొందరు రైతులకు బోరుబావులు ఉన్న పొట్ట దశలో బోరుబావులలో భూగర్భ జలాలు పడిపోవడంతో గుత్ప నీళ్ల మీదే ఆధారపడాల్సి వస్తుంది. అందుకే రైతులు రబీలో వేసిన పంట చేతికి వస్తుందన్న నమ్మకంలేదు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని ప్రధాన కాలువలు మరమ్మతులు చేయించి, ఆనవాళ్ళు లేకుండాపోతున్న సబ్ కెనాల్‌లు బాగు చేయించి పేద రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కల్పించుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ముఖ్య నాయకులు బిజెపిలో చేరిక

**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:**నిర్మల్ మండలం లంగ్డాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ నరేందర్,ముఖ్య నాయకులు రవి,వార్డు మెంబర్ లు సత్తెమ్మ,పల్లపు లక్ష్మి ,జక్కుల రాజు,విజయ లక్ష్మి నారాయణ,విజయ్,తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పర్టీలో చేరారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,జమాల్,శ్రావణ్ పాటుపాల్గొన్నారు.

## ఆటో ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/బోధన్:**సాలూర మండలంలో ఆటో బైకును ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం సాలూర మండలం జాతీయ రహదారిపై హున్స గ్రామానికి చెందిన రాజు పటేల్ బోధన్ వైపు వెళ్తుండగా బోధన్ నుంచి సాలూరా వైపు వెళ్తున్నా ఆటో ఢీకొట్టడంతో రాజు పటేల్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అతనిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజు పటేల్ మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు. కేసు రిజిష్టర్ చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మాడేగాలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**ప్రజాపక్షం/దిలావర్పూర్:**గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా వాలంటీర్ల శ్రమదానం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో మాడేగాం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరం మంగళవారం ఉత్సాహంగా కొనసాగింది.ఈ శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రం,క్రీడా ప్రాంగణ పరిసరాలలో శ్రమదానం చేపట్టారు. అనంతరం వాలంటీర్లు గ్రామంలోని వీధుల్లో తిరుగు తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహనకల్పించి వ్యాధులు ప్రబలకుండా ఉండాల ంటే మన పరిసరాలను మనమే పరిశుభ్ర ంగా ఉంచుకోవాలని,ప్లాస్టిక్ రహిత గ్రామం కోసం సహకరించాలని గ్రామస్తులనుకోరారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణ,సీ నియ ర్ అధ్యాపకులు,విద్యార్థివలంటీర్లు పాల్గొన్నారు.

## చిన్నాపూర్ విద్యార్థులు పొలాల సందర్శన

**ప్రజాపక్షం/నిజామాబాద్:**జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ చిన్నాపూర్ విద్యార్థులను వ్యవసాయ క్షేత్రానికి క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లటం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, రమణాచారి తెలిపారు. పంట పండించటంలో ఎలాంటి మెలకువలు పాటిస్తున్నారు, వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారనే విషయాలను విద్యార్థులు అడిగి తెలుసుకుని దీంతో రైతులు పడేకష్టాలు అందులోని ఇబ్బందులు విద్యార్థులు అర్థం చేసుకోవటం జరిగిందని ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు రామ కృష్ణారెడ్డి, రమణాచారి 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ‘100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ ’పేరుతో వినూత్న పోటీలు



**ప్రజాపక్షం/నిర్మల్‌కలెక్టరేట్:**నిర్మల్ జిల్లా యువజన,క్రీడలు టూరిజం శాఖ ఆధ్వర్యంలో,జిల్లా టూరిజం అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి సమన్వయంతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్.కిషోర్‌ప కుమార్,ఇతర జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా “100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ’ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర మాట్లాడుతూ,రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన పర్యాటక కేంద్రాలు ప్రజలకు పెద్దగా తెలియని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిందన్నారు.రాష్ట్ర ప్రజలకు అంకితంగా నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొనాలని యువతను ఆయన ఆహ్వానించారు.అలాగే జిల్లాలోని ఆసక్తి గల యువతి,యువకులు,ఆడియో,వీడియో ఫోటోగ్రాఫర్లు,కవులు,రచయితలు నిర్మల్ జిల్లాలో పెద్దగా గుర్తింపు పొందని పర్యాటక ప్రాంతాలపై ఫోటోలు,వీడియోలు,వివరాలను సిద్ధం చేసి 100 పదాలకు మించకుండా గూగుల్ ఫామ్ లేదా సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర టూరిజం శాఖ అకౌంట్‌ను ట్యాగ్ చేస్తూ పంపవచ్చని తెలిపారు.పూర్తి వివరాలకు()వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చన్నారు.ఇప్పటివరకు ప్రజలకు తెలియని జలపాతాలు,పురాతన దేవాలయాలు,ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త పర్యాటక గమ్యస్థానాలను గుర్తించి,వాటి వివరాలతో ఒక కాఫీ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పోటీకి కింది 10 విభాగాలలో ఎంట్రీలు పంపవచ్చని తెలిపారు.1.ప్రకృతి,2.వన్యప్రాణులు 3.కళ అండ్ సంస్కృతి 4.హెరిటేజ్ ,5.జల వనరులు 6.వంటకాలు 7.ఫామ్ స్టేస్ 8.రిసార్ట్స్9.ఆధ్యాతిక,10.అడ్వెంచర్ ఎంట్రీలో భాగంగా ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించిన మూడు ఉత్తమ ఫోటోలు,60 సెకన్ల నిడివి గల వీడియో,ఆ ప్రాంతానికి సంబంధించిన రవాణా,బస,బడ్జెట్ వివరాలు తప్పనిసరిగా జతచేయాల్సి ఉంటుందని తెలిపారు.ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతి రూ.50,000,రెండవ బహుమతి రూ.30,000 మూడవ బహుమతి రూ.20,000 కన్సోలేషన్ బహుమతులు :హరిత హోటల్‌లో ఉచిత బస అందజేస్తామని రాష్ట్ర టూరిజం సంచాలకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు జనవరి 5,2026 లోపు తమ ఎంట్రీలను పంపవలసి ఉంటుందని తెలిపారు.

## క్రీడా పోటీల్లో మైనార్టీ విద్యార్థినుల ప్రతిభ



**ప్రజాపక్షం/ఎడపల్లి:**బోధన్ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నిర్వహించిన మూడవ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పోటీలలో అన్ని విభాగాల్లో రాణించి, పతకాల పంట ప ండించడమే కాకుండా ప్రతిష్టాత్మకమైన ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫిని కైవసం చేసుకున్నారు. ఈ మేరకు క్రీ డల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాల పేరును జి ల్లా స్థాయిలో నిలబెట్టిన విద్యార్థినులను మంగళవారం పా ఠశాల ఆవరణలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భ ంగా పాఠశాల ప్రిన్సిపల్ హర్ష నజం మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థినులు రాణించడం గర్వకారణమని కొనియాడారు. విద్యార్థినులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడంలో వ్యాయామ ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్ భాగ్యశ్రీ, పిఈటి శ్యామల విద్యార్థినులను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి ఛాంపియన్‌గా నిలవడంతో రెంజల్ పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొని, విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సత్వర కేసుల పరిష్కారానికి శాస్త్ర సాంకేతిక




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**ప్రస్తుత కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతికను అందిపుచ్చుకోవాలని, ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు సాంకేతికతను ఉపయోగించి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) బస్వారెడ్డి అన్నారు. మంగళవారం కమిషనర్ నందలి కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో పోలీసు స్టేషన్ రైటర్స్ శిక్షణను మూడు రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్వారెడ్డి శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసుల విధులు, కేసుల పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్ఐఆర్ నుండి అంతిమ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు, ఎఫ్ఐఆర్, పంచనామా, నేరస్తుల ఒప్పుకోలు, పంచనామా స్టేట్‌మెంట్ రికార్డు చేయు విధానము, గోప్యత పాటించే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగిన నేరానికి, నేరస్తులానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజిని వాడుకునే విషయంలో ఏఏ పద్ధతులను వాడాలో తెలిపారు. శిక్షణ పొందిన పోలీసు రైటర్స్ సంబంధిత పోలీసు స్టేషన్‌లో వెళ్ళిన తర్వాత తమ సిబ్బందికి, సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకున్న విషయాలను నేర్పించాలన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసిపి వెంకటేశ్వర్‌రావు, టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, ట్రైనింగ్ సిటిసి ఇన్స్‌పెక్టర్ వి. శివరామ్, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత బిజెపితోనే సాధ్యం

### ఎడపల్లి సర్పంచి రాంచందర్

**ప్రజాపక్షం/ఎడపల్లి:**భారతీయ జనతా పార్టీ విధానాలతోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని ఎడపల్లి సర్పంచి కందగట్ల రాంచందర్ స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సోసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఎడపల్లి మండల కేంద్రంలో గత నెల రోజులుగా కొనసాగిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గింపు కార్యక్రమంలో సర్పంచి ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహిళల్లో అపారమైన శక్తి ఉందని, వారు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, ముద్ర రుణాల వంటి పథకాల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆర్థిక స్వాలంబన సాధించేందుకు మహిళలు ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎడపల్లిలో మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సోసైటీ సీఈఓ రవి కుమార్, రెడ్డికా సంఘం అధ్యక్షులు ప్యాట గంగాధర్, నాయకులు లక్ష్మ ణ్ గౌడ్, న్యావనంది రాజు, కో ఆర్డినేటర్ ఆదిలక్ష్మి , శిక్షకులు ద్యాకం జ్యోతి, కీర్తన శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌కు బలం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో విస్తృత ఆదరణ పొందుతున్నాయని ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో చేరికలు జరగగా పీసీసీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో సిరికొండ మండలం కొండాపూర్‌కు చెందిన ఉపసర్పంచ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగుల రాజేశ్వర్‌గౌడ్, వార్డు మెంబర్ మిద్దుల నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామసర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ అక్తర్, షకీల్, హాకీమ్, అజార్, గౌస్, రాజా, మహ్మద్, సల్మాన్, షారూక్, సజీద్, అఫ్రోజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నేరుగా మేలు చేసే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వానివే అదే ప్రజల విశ్వాసానికి కారణమన్నారు. కార్యక్రమంలో పిసిసికార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, బర్ధిపూర్ సర్పంచ్‌భాస్కర్,కిషోర్,మహేందర్,సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన డిఎఫ్ఒ

**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్:**జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను,కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాకు వచ్చిన డిఎఫ్ఓ క కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రమశిక్షణతో తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.అనతంరం ఇరువురు సమావేశమై,జిల్లా అటవీ శాఖకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ గేటు ఎదుట ఫ్యాక్టరీ కార్మికులు నల్ల బ్యాచులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోకెల్లా అతిపెద్ద కర్మాగారం నిజాం షుగర్ ఫ్యాక్టరీ అని ఫ్యాక్టరీ మూత పడి పది సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే ఉద్దేశ్యం లేకుంటే మిగిలి ఉన్న కార్మికులను ఇతర ప్రభుత్వ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు. కార్మికుల బకాయి వేతనాలు ఇప్పించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు రవి శంకర్ గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్ దాస్ , సూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరిస్తా: సర్పంచ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని జాన్కంపేట్ గ్రామ నూతన సర్పంచి సుంచనకోట అనురాధ అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆమె చేపట్టిన మొదటి అధికారిక పర్యటన ఇదే కావడం విశేషం. ఈ మేరకు పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లిన సర్పంచి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెను ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ మేరకు అనురాధ కిషన్ గౌడ్ మాట్లాడారు. అంగన్‌వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధా కిషన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి శ్యామ్ నాయక్ పరామర్శ



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:**ఆసిఫాబాద్‌లోని జంగం వాడలో అనారోగ్యంతో మరణించిన తాటిపల్లి దత్తు కుటుంబ సభ్యులను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పరామర్శించారు. మంగళవారం ఆయన మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నిజాం, దుర్గం సోమయ్య, రాపర్తి మురళి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం శానిటేషన్ పనులు

**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని సవర్గం గ్రామంలో పాలకవర్గం ఏర్పడిన వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించి తనదైన ముద్రను వేసుకున్న జాదవ్ కళ్యాణి మహేందర్,మంగళవారం గ్రామంలో ఉన్న చెత్త పేరుకుపోయిన రోడ్డుకు ఇరువైపులు ఉన్న కంచెలను పిచ్చి మొక్కలను రో డ్డుకు అడ్డంగా ఉన్న బండరాల్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకు ం డా ప్రజల సౌకర్యార్థం శానిటేషన్ పనుల ను చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌లు



**ప్రజాపక్షం/నేరడిగొండ:**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అందుతున్న ఫలాలను మరింత పేదలకు చేరువ చేయడానికి బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్,ఆధ్వర్యంలో మంగళవారం లక్కంపూర్ గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్‌లు,వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్కంపూర్ గ్రామస్తులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభం

**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని రాజుర గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామూహిక మేకలు గొర్రెల నట్టల నివారణ కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ఆయ న మాట్లాడుతూ ప్రతి ఒక్క మేకలు గొర్రెల రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోవాలని తమ పశుపు సంపదను కాపాడుకోవాలని అన్నారు.పశు వైద్యులు డాక్టర్ సుశీల్ కుమార్,డాక్టర్ జీవన్ రాథోడ్,వె ంకన్న,రమేష్,వైద్య సిబ్బంది,రైతులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ కిసాన్ దివస్




**ప్రజాపక్షం / మందమర్రి :**మందమర్రి మండలం సంద్రోణిపల్లి రైతువేదికలో జాతీయ కిసాన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రధానంగా విబి గ్రామ్‌జి బిల్ కింద అమలవుతున్న ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పథకం వ్యవసాయ పీక్ సీజన్‌లో రైతులకు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ బిల్ ద్వారా గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నాయని అధికారులు తెలిపారు. రబీ సీజన్ దృష్ట్యా పంటల సాగుపై సాంకేతిక సూచనలు, సమతుల్య ఎరువుల వినియోగం, మట్టి పరీక్షల ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయంలో నూతన పద్ధతులను అనుసరిస్తూ మంచి ఫలితాలు సాధించిన రైతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ మహేష్, పి సాధ్వి, వ్యవసాయ విస్తరణాధికారి తిరుపతి, శ్రీ మధు, గ్రామ సర్పంచ్ పొన్నాల, రావెప్ విద్యార్థులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు చెల్లించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలో రాంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్ల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాటాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో లెప్రసి సర్వే చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆరోగ్య శాఖ అధికారులు ఆశా వర్కర్లను ఆదేశిస్తున్నారు.కానీ లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తారా..?లేదా? అనేది సందేహంతో స్పష్టత ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సంవత్సరం లెప్రసీ సర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా ఆశాలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని,అదనపు డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చేస్తున్నారు.గత సంవత్సరంలో లెప్రసీ సర్వేకు అదనపు డబ్బులు చెల్లింపు కోసం పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చింది.పోరాటం సందర్భంగా లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తామని అంతకుముందు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లిస్తామని రాష్ట్ర అధికారులు గతంతో హామీ ఇచ్చారు.ఇప్పుడు ఆ అంశాలకు భిన్నంగా మళ్ళీ సమస్యలను సృష్టించడం,ఆశాలను గందరగోళం చేయడం సమంజనం కాదని,ఈనెల 27న జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని జిల్లాలోని ఆశ వర్కర్లకు పిలుపునివ్వడం జరిగిందని ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.సుజాత మాట్లాడుతూ నేటికీ ఆశాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించటం లేదని,ఫిక్సిడ్ వేతనం నిర్ణయం చేయలేదని,పని భారం,నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి చాలీచాలని పారితోషికాలతో ఆశాలు అనేక అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రకళ,కోశాధికారి లక్ష్మి ,రాంనగర్ పిహెచ్‌సి అధ్యక్షులు గంగలక్ష్మి ,కార్యదర్శి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# 'అమోట్' విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అండ్ కాలేజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్ఫోర్స్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ టెస్ట్(అమోంట్) విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం సోమవారం ఘనంగా జరిగింది.భారతీయ గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో,గత ఆదివారం నిర్వహించిన పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు,ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ సంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శనీయమని,గణితంపై పట్టు సాధించడం వల్ల అన్ని రంగాల్లో రాణించవచ్చని పేర్కొన్నారు.''దూరదృష్టి ఫలితాలను పెంపొందిస్తుంది'' అనే నినాదంతో విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీయడమే లక్ష్యంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు.గణితంపై భయాన్ని పోగొట్టి,విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడం కోసం ఏటా ఈ ఒలింపియాడ్ నిర్వహిస్తున్నామని వివరించారు.అనంతరం టాపర్స్ కు నగదు పురస్కారాలను అందజేస్తూ,వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యం ,అధ్యాపకులు,సిబ్బంది,తల్లిదండ్రులు,అధిక సం ఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు

**ప్రజాపక్షం/మందమర్రి:**జాతర నిర్వహణలో భక్తుల భద్రతే ప్రధానమని, రవాణా, పారిశుధ్యం, విద్యుత్ వంటి సౌకర్యాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు. జనవరి 28 నుండి 31 వరకు ఆర్‌కె 1ఎ సమీపంలోని పాలవాగు వద్ద నిర్వహించబోయే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్ని గనుల విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి తల్లులైన సమ్మక్క సారలమ్మ మహాజాతరను విజయవంతంగా నిర్వహించేందుకు యాజమాన్యం సన్నద్ధమవుతోందన్నారు. రవాణా, పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, వైద్య సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, అగ్నిమాపక ఏర్పాట్లు వంటి అంశాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భక్తులు నిర్బంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనం పొందేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జాతర రోజుల్లో అనుకోని ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో నిబద్ధతతో పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జివిల్ ప్రసాద్, డిజిఎం అశోక్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జె, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్ల పరిశీలన

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ గ్రామ శివారులోని గోదావరి నది పుష్కర ఘాట్‌ను మంగళవారం తహసీల్దార్ వరప్రసాద్ ఎండోమెంట్ అధికారి విక్రంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగం అమృత తాజా మాజీ సర్పంచ్ సంగం సాగర్ మాట్లాడుతూ గతంలో గంగనాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే సమయంలో దానిలో మిగిలిన డబ్బుల బర్దిపూర్ గ్రామ శివారులోని గోదావరి నది వద్ద నూతనంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేసినట్లు తాజా మాజీ సర్పంచ్ సాగర్ తెలిపారు. త్వరలో జరగనున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు మౌలిక వసతుల ఏర్పాటు తో పాటు భర్తీ పూర్ గ్రామాన్ని పుష్కరాలకు ఎంపిక చేయాలని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు సాగర్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పుష్కర ఘాట్ ను తహశీల్దార్ వరప్రసాద్ ఎండోమెంట్ ఈఓ విక్రమ్ తో కలిసి పరిశీలించగా పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనివారికి వినతిపత్రం అందజేశారు.

## ఆకాంక్షాత్మక బ్లాక్ విద్యాలయాలను నీతి అయోగ్ ప్రత్యేక అధికారిని సందర్శన

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:**జిల్లా లోని యాస్పిరేషనల్ బ్లాక్ అయిన పెంబి మండలంలోని నాగపూర్ ప్రాథమిక పాఠశాల పెంబి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని మంగళవారం నీతి అయోగ్ ప్రత్యేక అధికారిని శ్రీమతి శిల్పారావు,జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కేజీబీవీ లోని చదువుతున్న బాలికలకు కల్పిస్తున్న సదుపాయాలు,వారి యొక్క విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించారు.అదేవిధంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి,వారి సమాధానాల ద్వారా సమాచారం తెలుసుకున్నారు.యాస్పిరేషనల బ్లాక్ అ యినపెంబిమండలం లోని పలువురు అధికారులు,అనధికారులు పాల్గొన్నారు.

## మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు జక్కుల అనిల్‌కుమార్‌కు సన్మానం

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్నకొండ గ్రామ ఉపసర్పంచ్ జక్కుల అనిల్ కుమార్‌ను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, సహచర ఉపసర్పంచులు ఘనంగా సన్మానించారు. అనంతరం జక్కుల అనిల్ మాట్లాడుతూ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని ఉపసర్పంచుల అన్ని సమస్యలను పరిష్కరిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం సూచనలతో గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉపసర్పంచుల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సాంబయ్యపల్లె ఉపసర్పంచ్ కొత్తపల్లి నవీన్ కుమార్, వెదురుగట్ట ఉపసర్పంచ్ మారం సమత శ్రీనివాస్, మంగళపల్లి ఉపసర్పంచ్ ఎవన్‌రెడ్డి, చిట్యాలపల్లి ఉపసర్పంచ్ సాయికిరణ్, గుమ్లాపూర్ ఉపసర్పంచ్ ఎముండ్ల చంద్రశేఖర్, కొలిమికుంట ఉపసర్పంచ్ పంజాల లక్ష్మ ణ్, రాగంపేట ఉపసర్పంచ్ కళ్లెం రవీందర్‌రెడ్డి, భూపాలపట్నం ఉపసర్పంచ్ మునిగాల నరేష్, పెద్ద కుర్మపల్లె ఉపసర్పంచ్ కుకట్ల జలజ రాజేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు, కార్యకర్తలున్నారు.

## బంగ్లాదేశ్ ఆగడాలకు తగిన గుణపాఠం చెప్పాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :**బంగ్లాదేశ్ లోని హిందువులపై రోజురోజుకు దాడులు ఎక్కువైపోతున్నాయని నిరసిస్తూ మంగళవారం సాయంత్రం బజరంగ్దళ్ విహెచ్ పి ఆధ్వర్యంలో ఆ దేశ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇటీవలే బంగ్లాదేశ్లో హిందువుపై దాడి చేసి నరమేధాని చేయడం సిగ్గుమాలిన చర్యని అభివర్ణించారు. కాగా మృతి చెందిన వ్యక్తికి కొవ్వొత్తులతో నివాళులర్పించి బంగ్లాదేశ్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాల్గొన్న వారిలో సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్, విహెచ్ పి బజరంగ్దళ్ తదితరులు నాయకులు ఉన్నారు.

## శాతవాహన మెగా ఉద్యోగ మేళా జనవరి 24కు వాయిదా

**ప్రజాపక్షం/కరీంనగర్:**శాతవాహన విశ్వవిద్యాలయంలో ఈనెల 27న నిర్వహించనున్న మెగా ఉద్యోగ మేళా ను జనవరి 24, 2026 కు వాయిదా వేస్తున్నట్టు రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్ ఒక ప్రకటనలో తెలుపుతూ అభ్యర్డులు గమనించాలని కోరారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు నేడు వేలం పాట

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు జనవరి 30వ తేది నుంచి ఫిబ్రవరి 2వ తేది వరకు కొనసాగనున్నాయని ఆలయ ఈఓ వేణు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే నెల 30 నుంచి ప్రారంభం కానున్న ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేయనున్న భక్తుల కొరకు లడ్డు ప్రసాదం, కొబ్బరి కాయల విక్రయానికి, అలాగే వాహన పార్కింగ్ కు సంబంధించి ఈ రోజు వేలం పాటను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు. వేలం పాటలో పాల్గొనే వారు లడ్డు, కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి కోసం రూ. 5000, సైకిల్ స్టాండ్ కోసం రూ. వెయ్యి దరావత్తు ముందుగా డిపాజిట్ చెల్లించాలన్నారు.

## మూగ జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

ప్రజాపక్షం / తిర్యాణి :మూగజీవుల రక్ష ణలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో నట్టల నివారణ మందును గొర్రె లకు, మేకలకు ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం తిర్యాని మండలంలోని చింత పల్లి, గడలపల్లి గ్రామాల్లో 86 గొర్రెలకు, 418 మేకలకు నట్టల నివారణ మందును అందించారు. ఈ కార్యక్రమంలో తిర్యాని గ్రామపంచాయతీ సర్పంచ్ కొడాలి రాజేష్, చింతపల్లి గ్రామ సర్పంచ్ చిత్రం అమ్మ, మండల పశువైద్యాధికారి సగర్, సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్, సంతోష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెరమెరి నూతన సర్పంచ్‌కు సన్మానం

ప్రజాపక్షం/కెరమెరి:కెరమెరి గ్రామపంచా యతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పెందోర్ ఆనందరావును ఆదివాసీ జిల్లా విద్యార్థి సంఘం నాయకుడు మాడవి భరత్ భూషణ్ సన్మానించారు. ఇటీవల జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శంకర్, మాజీ ఎంపిటిసి ఇస్తేఖర్ అహ్మద్, మెట్లపిప్రి సర్పంచ్ కోద్దు, తుడుందెబ్బ మండల అధ్యక్షులు సోము, బిఆర్ఎస్ నాయకులు కంబాల వినేష్, జావీద్, పోషన్న, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగు నివారణ మందులు సద్వినియోగం

ప్రజాపక్షం/కెరమెరి:గొర్రెలు, మేకలకు ప్ర భుత్వం ఉచితంగా అందించే నులిపురుగు ని వారణ మందులను పశు పోషకులు సద్విని యోగం చేసుకోవాలని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు సూచించారు. మంగ ళవారం కెరమెరిలో పశుసంవర్ధక శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన నులిపురుగు ని వారణ మందుల పంపిణీ శిబిరంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేక లకు మందులు వేపించారు. ఈ కార్యక్ర మంలో మండల పశువైద్య అధికారి సురేష్, సిబ్బంది రాజు, మాజీ ఉప సర్పంచ్ నిషార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇడెన్ గార్డెన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాపక్షం / సిర్పూర్‌టి:సిర్పూర్ టీ మండ లంలోని ఇడెన్ గార్డెన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో అల రించారు. క్రిస్మస్ సందేశాన్ని ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రద ర్శించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యా ర్థుల ఉత్సాహం, ప్రతిభను చూసి తల్లిదం డ్రులు హర్షం వ్యక్తం చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల్లో స్నేహభావం, సంస్కృతి విలువలను పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొ న్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం

ప్రజాపక్షం / జన్నారం :ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని జన్నారం మండల వ్యవసా య శాఖ అధికారి అంజిత్ కుమార్ అన్నారు. మంగళవార ం పోనకల్ రైతు వేదికలో ఎన్ఎంఎన్ఎఫ్ పై రైతులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వ లన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, భూమి సారవంతంగా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని వివరించారు. ఈ పథకంలో భాగంగా ధర్మారం, చింతలపల్లి, లింగయ్య పల్లె గ్రామాలకు సంబంధించిన 125 ఎకరాలు రెండు సంవత్సరాల పాటు పథకంలో భాగమైన రైతులకు ప్రోత్సా హకాలు అందిస్తామన్నారు. ప్రకృతి సాగులో పాటించా ల్సిన పద్ధతులు, మెళకువల గురించి తోడ్పాటు అందిం




చటం జరుగుతుందని తెలిపారు. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా యాభై శాతం రాయితీపై వచ్చిన వేప నూనెను రైతులకు అందించారు. వేప నూనె కావలసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మల్యాల త్రిసంధ్య, దివ్య, సయ్యద్ అక్రమ్, లవన్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆవిర్భావ వేడుకల బహిష్కరణ

ప్రజాపక్షం / శ్రీరాంపూర్:యాజమాన్యం సింగరేణి ఆవి ర్భావ దినోత్సవాన్ని నామమాత్రంగా జరపడాన్ని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏరి యాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలలో కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి వేడుకలను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవాలను కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకునే వారని తెలిపారు. ప్రతి ఏడాది ఉత్సవాల కోసం కేటా యించే నిధులను పదిహేను శాతానికి తగ్గించి నామమా త్రంగా నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించడం సరి కాదన్నారు. గతంలో శ్రీరాంపూర్ ఏరియాలో వేడుకల నిర్వహణకు మూడు లక్షల అరవై వేల రూపాయల నిధు లను విడుదల చేసేదని పేర్కొన్నారు. ఈ నిధులతో కార్మిక కుటుంబాలకు ముగ్గుల పోటీలు, ఆటలు, ఉత్తమ కార్మికు లకు బహుమతులు అందించేవారని అన్నారు. కానీ ఈ ఏడాది కేవలం అరవై వేల రూపాయలు మంజూరు చేయ డానికి తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సంస్థకు సంబం ధంలేని వాటికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ, ఆవి ర్భావ దినోత్సవ వేడుకలకు నిధులు కేటాయించకపోవడం దారుణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్ర మోహన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, సంపత్, నాగభూషణం, రాజయ్య, మురళీ చౌదరి, మోతే లచ్చన్న, నవీన్ రెడ్డి, నరసింహారావు, సారయ్య, లక్ష్మణ్, విజయలక్ష్మి, సందీప్, కుమార స్వామి, సదానందం, సమ్మయ్య, మల్లికార్జున్, తిరుపతి పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థ నుండి రైతులను కాపాడాలి

ప్రజాపక్షం / రామకృష్ణాపూర్:దేశానికి అన్నం పెట్టే రైతు తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభంలో ఉన్నారని, దళారీ వ్యవస్థను కట్టడి చేసి ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మోతె రాజ లింగు అన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. సాగు పెట్టు బడులు విపరీతంగా పెరగడం, పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, అప్పుల భారం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళారీ వ్యవస్థ రైతు శ్రమను దోచుకుంటూ అధిక లాభాలు పొందుతోందని విమర్శించారు. పంటకు న్యాయమైన ధర రాకపోతే రైతు భవిష్యత్తు అంధకారమవు తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పారదర్శకతను పెంచాలని సూచించారు. పంట



నష్టాలకు పూర్తి స్థాయి పరిహారం అందించడంతో పాటు రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. గోదా ములు, కోల్డ్ స్టోరేజీలు, రవాణా సదుపాయాలను విస్త రించి రైతులకు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొడిశెల గురువయ్య, గూడుపు అప్పారావు పాల్గొన్నారు.

## మహా మండల పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం / మందమర్రి :స్థానిక శ్రీ హరిహర దేవస్థా నంలో నిర్వహించనున్న సామూహిక మహా మండల పడి పూజ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను భక్తిశ్రద్ధల మధ్య మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ నెల 27న ఉదయం నుండి రాత్రి వరకు అయ్యప్ప స్వామి కృపతో విశేష భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ గురుస్వామి, కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటలకు లక్ష్మీ గణపతి హోమం, 7 గంటలకు అయ్యా ప్ప స్వామికి విశేష అభిషేకాలు, 10 గంటలకు అమ్మవా రికి అలంకరించిన చీరల వేలం, మధ్యాహ్నం 12 గంట లకు శాస్త్రప్రీతి అన్న మహా ప్రసాదం ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు జ్యోతి ప్రజ్వలన, 7 గంటలకు కలశ పూజ, రాత్రి 9 గంటలకు మహా పడిపూజ, 10 గంట లకు అగ్నిగుండాల ప్రవేశ పునీతం, 11 గంటలకు హరివ రాసనం, తీర్థ ప్రసాదాలు, అల్పాహార వితరణ కార్యక్ర



మాలు ఉంటాయని వివరించారు. అలాగే 26న సాయంత్రం నగర సంకీర్తనతో కూడిన అఖండ దీప శోభా యాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ మహత్తర భగవత్ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

## యథేచ్ఛగా బెల్ట్ షాపులు

ప్రజాపక్షం / సిర్పూర్ టి :సిర్పూర్ టీ మండలంలో రోజురోజుకి బెల్ట్ షాపుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అను మతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు సాగుతున్నప్ప టికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలు, కాలనీలు, బస్టాండ్ పరిసరాలు, రహ దారి పక్కన తాత్కాలిక గుడిసెలు, ఇళ్లలోనే బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీంతో యువత మద్యా నికి బానిసలవుతూ కుటుంబాల్లో గొడవలు, శాంతిభద్రతల సమ స్యలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎక్సైజ్, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు నిర్వాహకులు అధికారుల కళ్లుగప్పి బహిరంగంగానే మద్యం అమ్ముతున్నా తనిఖీలు జరగడం లేదని విమర్శిస్తున్నారు. మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి వేళల్లో అసాంఘిక ఘటనలు పెరుగుతున్నా యని తెలిపారు. తక్షణమే ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమ బెల్ట్ షాపులను మూసివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ఎక్సైజ్, పోలీస్ శాఖ స్పందించి మండలంలో అక్రమ మద్యం విక్రయాలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలపై అవగాహన

ప్రజాపక్షం / కాగజ్ నగర్ :విద్యార్థులు డిగ్రీ నుండే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన పెంచుకుని ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ జి ప్రవీణ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయుధ దళాల్లో ఉద్యోగాల భర్తీకి విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమీ షన్ నోటిఫికేషన్ పై మంగళవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కెరీర్ గైడెన్స్, ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో వారు ముఖ్య అతిథిగా మాట్లాడారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మీ నరసింహం ఇటీవల విడుదల చేసిన జనరల్ డ్యూటి కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ గురించి వివరించారు. విద్యార్హతలు, ఎంపిక ప్రక్రియ, ప్రిపరేషన్ విధానం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్ మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ ఇ శారద, అధ్యాపకులు రాజేశ్వర్, డాక్టర్ వి దేవేందర్, మహా లక్ష్మయ్య, నర్సింగరావు, మహేష్, శాంభవి పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్ విడుదల

ప్రజాపక్షం / జన్నారం:జనగామ జిల్లాలో జరుగనున్న విద్యా సద స్సుకు సంబంధించిన పోస్టర్లను జన్నారం మండల విద్యాశాఖాధి కారి ఎన్. విజయ్ కుమార్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిల్లపెల్లి బాపు మాట్లాడుతూ ఈ సదస్సులో పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, నాగేశ్వర్, కేంద్ర ఆర్‌టిఐ మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధరాచా ర్యులు, ఎంఎల్‌సి నర్సిరెడ్డి, రాష్ట్ర శాఖ బాధ్యులు ముఖ్య వక్తలుగా పాల్గొని సందేశం ఇవ్వనున్నారని, సదస్సుకు మండలంలోని ఉపా ధ్యాయులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటి ఎఫ్ మండల అధ్యక్షుడు సాత్పాడి నర్సయ్య, సభ్యులు పార్వతి చిల కయ్య, రామస్వామి, శ్రీనివాస్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మండల మహా పడిపూజ కరపత్రం విడుదల

ప్రజాపక్షం/ఆసిఫాబాద్:ఆసిఫాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈ నెల 27న నిర్వహించనున్న అయ్యప్ప మండల మహా పడిపూజ మహోత్సవ కరపత్రాన్ని ఎంఎల్‌ఏ కోవ లక్ష్మి విడుదల చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మహా పడిపూజ, అన్నదానానికి యాభై వేల రూపాయలను విరాళంగా అందజేసి తన భక్తిని చాటుకు న్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పివి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలతో

# దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది




**ప్రజాపక్షం/కరీంనగర్:** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పలువురు నాయకులతో కలిసి పి.వి.నరసింహారావు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సత్తు మల్లేశం, వైద్యుల అంజన్ కుమార్, కర్ర రాజశేఖర్ లు మాట్లాడుతూ, బహుభాషా కోవిదుడు, 1991నుండి 1996 వరకు ఈ దేశానికి ప్రధాన మంత్రి గా పనిచేసి పారిశ్రామిక విధానాలను ప్రవేశపెట్టడంతో గ్లోబలైజేషన్ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రధానిగా పీవీ నరసింహారావు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలతో నేడు ప్రపంచ దేశాలతో మనదేశం అన్ని రంగాల్లో పోటీ పడుతుందని,ఆయన మన ప్రాంతానికి చెందిన వారు కావడం మనందరం గర్వించదగ్గ విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షునిగా అనేక సంస్కరణల ద్వారా భారతదేశ ప్రధానిగా ఈ దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చిన మైనారిటీ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ ను ఆర్థిక శాఖ మంత్రిగా నియమించి ఈ దేశాన్ని ముందుకు నడిపించి వారి పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు శ్రావణ్ నాయక్, వంగల విద్యసాగర్, దన్న సింగ్, పొన్నం మధు, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజు కుమార్, గంగుల దిలీప్,పర్వత మల్లేశం, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, వీర దేవేందర్, సత్తినేని శ్రీకాంత్, సరిల్లా రతన్ రాజు, సుదర్శన్, స్వప్న శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గుంతల పూడ్చివేత



**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** గుండం పల్లి నుండి మండల కేంద్రమైన మల్లాపూర్‌కు వెళ్లే దారి గుంతలమయం కావడంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మట్టితో గుంతలను పూడ్చినట్లు సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య మంగళవారం తెలిపారు. ప్రజా అవసరాలు దృష్టిలో ఉంచుకొని పడుతున్న ఇబ్బందులు తొలగించినందుకు గ్రామస్తులు సర్పంచ్ పద్మా నరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, నాయకులు జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాసం తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నారాయణ, నాయకులు మిద్దె అంజయ్య, గంగాధర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తాం



**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీలో ప్రధానంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాలకవర్గ సభ్యులతో కలిసి సమిష్టిగా కృషి చేస్తామని సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులతో కలిసి మొదటి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలపై చర్చించి వెనువెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమారెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది మనోహర్ రెడ్డి వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## గడ్డి మందు తాగినవారిని అధునాతన చికిత్సతో బతికించొచ్చు

### మెడికవర్ నెఫ్రాలజిస్టు డా.రాంచందర్




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** పారాకుట్ (గడ్డి మందు) తాగిన వారిని 4 – 5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే వారిని బతికించే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శివసాయి హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్ మాట్లాడతూ గతంలో ఎక్కువగా ఎండోసల్ఫాన్ మందు తీసుకునే వారని దానికి విరుగుడు ఉండడంతో దాదాపుగా అందరిని కాపాడగలిగామన్నారు. ఇటీవల ఆత్మహత్యలన్నీ గడ్డి మందుతోనే జరుగుతున్నాయన్నారు. విరుగుడు లేకపోవడం వల్ల చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని డాక్టర్ రాంచందర్ తెలిపారు. కానీ గడ్డి మందు తాగిన వారిని 4 నుంచి 5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే ఏయే సమయంలో ఏ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి ఏ మందులు ఇవ్వాలనేది సరియెన సమయంలో ఇచ్చి ఐదారు దశల్లో చికిత్స అందిస్తూ బ్రతికించగలుగుతున్నామని డాక్టర్ రాంచందర్ తెలిపారు. ఇదే 5–6 సంవత్సరాల క్రితం గడ్డి మందు తాగితే 100 శాతం చనిపోయే పరిస్థితి నుంచి 25 శాతం బతికించే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. ఇప్పటి వరకు మెడికవర్‌లో గడ్డి మందు తాగిన 200 మంది షెపెంట్లను ట్రీట్ చేసి 52 మంది దాకా బతికించ గలిగమని డాక్టర్ రాంచందర్ వెల్లడించారు. స్పెషల్ ఫిల్టర్లులు, అధునాతన చికిత్స సహాయంతో ఇది సాధ్యపడుతుందని డాక్టర్ రాంచందర్ పేర్కొన్నారు. గడ్డిమందు తాగిన పేషెంట్‌ను తరలించేటప్పుడు ఆక్సిజన్‌ను పెట్టకూడదని తెలిపారు. ఆక్సిజన్‌తో లంగ్స్‌లోకి వెళ్లే ప్రమాదముందన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో యూరాలజిస్టు డాక్టర్ రవిశంకర్, క్రిటికల్‌కేర్ నిపుణురాలు డాక్టర్ పల్లవి, జనరల్ ఫిజీషియన్ వేణుబాబు శ్రీని హాస్పిటల్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, విద్యార్థుల సంఖ్యను పెంచుతూ నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేయాలని మండలంలోని బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక చక్రధారి తెలిపారు. సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం బొమ్మనపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ సెంటర్ ను సర్పంచ్, ఉప సర్పంచ్ పలువురు వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల సమస్యలను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. ప్రైమరీ స్కూల్ వెనకాల ఉన్న అంగన్వాడి సెంటర్ బిల్డింగ్ పనులు మధ్యలో నిలిచిపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రాగు నీటి సమస్య గురించిఅడిగి తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల హరీష్, వార్డ్ సభ్యుడు కంది శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, మాజీసర్పంచ్ కానుగంటి భూమిరెడ్డి, గ్రామస్తులు పెండెల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై బీరు సీసాలతో దాడి

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లంబాడి పెల్లి లో శనివారం యువకుడి పై బీర్ సీసాల తో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది.ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం లంబాడిపల్లి గ్రామానికి చెందిన ఏడెల్లి అజయ్ (22) అనే యువకుడు అదే గ్రామానికి చెందిన సిరిగిరి శ్యాం కుటుంబ సభ్యులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తునడని, శ్యాం ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని, అజయ్ నీ చంపాలని ఈ నెల 21 న రాత్రి 9 గంటలకు అజయ్ ను గ్రామ శివారులోకి పిలిపించుకొని తన తమ్ముల్లైన సిరిగిరి శ్రీనివాస్, కళ్ళెం ఆకాష్ లు కలిసి బీరు సీసాలతో దాడిచేయగా అజయ్ కు తీవ్ర గాయాలయ్యాయనీ ఎస్సై వివరించారు.గాయపడిన అజయ్ మల్యాల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దాడికి పాల్పడిన యువకులను కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

## శాతవాహన రిజిస్ట్రార్‌ను సత్కరించిన అధ్యాపకులు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** శాతవాహన విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్‌ని కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ ఘనంగా సత్కరించారు. గత వారం బెంగళూరులోని గార్డెన్ సిటీ యూనివర్సిటీలో జరిగిన ఆలిండియా కామర్స్ అసోసియేషన్ సదస్సులో జాయింట్ సెక్రటరీగా ఎన్నికోబడినందుకు ఆచార్య జాస్తి రవికుమార్‌ని శాలువాతో సత్కరించి హర్షం వ్యక్తం చేస్తూ ఆల్ ఇండియా సెక్రటరీగా మన తెలుగు వాళ్ళు ఎన్నికవటం పట్ల ఆ నం దం వ్యక్తం చేశారు. ఫుడ్ సైన్స్ విభాగధిపతి డాక్టర్ జోసెఫ్ రాజు, గణిత శాస్త్ర విభాగధిపతి డా।। ప్రసాద్, ఆంగ్ల విభాగధిపతి డా।। విజయ ప్రకాష్, కెమిస్ట్రీ అధ్యాపకులు డా।। కె. రాజు,డా।। విజయకుమార్, డా।। రవి కుమార్, వృక్ష శాస్రవిభాగాధిపతి డా।। ఎస్.కిరణ్, మేనేజ్మెంట్ అధ్యాపకులు డా।। మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని వినతి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామాన్ని ఆనుకుని ఉన్న గోదావరి నదికి భక్తుల సౌకర్యార్థం పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ పాతకాల మానసా కిరణ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ )రాజా గౌడ్ కు వినతి పత్రాన్నిఅందజేశారు. మంగళవారం వాల్గొండా గోదావరి నది పరిశీలన కు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి గోదావరిన తీరాన ఉన్న గ్రామంగా పుష్కర ఘాట్ లేకుండా ఒకే ఒక గ్రామం మిగిలిపోయిందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వచ్చే పుష్కరల నాటికి పుష్కర ఘాట్ తోపాటు రోడ్డును నిర్మించి సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలోకోరారు. పాల్గొన్న వారిలో సాయికుమార్ రజినీకాంత్, మోర్తాడు సాయన్న ,తదితరులు ఉన్నారు.

## వాల్గొండా గోదావరి నది సందర్శన



**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని వాల్గొండా గోదావరి నదిని జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మంగళవారం సందర్శించారు. 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలకు అవసరమయ్యే అభివృద్ధి పనులు సౌకర్యాల గురించి స్థానిక ప్రజా ప్రతిని అడిగి తెలుసుకుని చర్చించారు. అంతకుముం దు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీరామలింగేశ్వర ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు జరిపించి తీర్థప్రసాదా లు సేవించారు. ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో శ్రీకాంత్ ఎంపిఓ జగదీష్, వైద్యాధికారిని వాహిని సిహెచ్ఓ రామ్మోహన్, సర్పంచులు ధరంసోత్ సురేందర్, తోపారపూ వసంత, నాయకులు వెంకట్ రె డ్డి, కిరణ్, నరేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, కన్సల్టెంట్ టీం సభ్యులు తదితరులు ఉన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గొర్రెలు మేకల పెంపకం దారులు వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణకై నట్టల మందును తాగించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ అన్నారు .మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో పశు వైద్య , పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు , మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ప్రారంభించారు .ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి వెంకటేష్ సందర్శించి తనిఖీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్, సిబ్బంది గంగాధర్ ,రాజశ్రీ ,రవి ,రమేష్ ,నిశాంత్ ,శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా..?

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే రాజకీయాల్లో కొనసాగుతా అనడం విడ్డూరంగా ఉందని, యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే కారణం కాదా అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రశ్నించారు. జగిత్యాల మున్సిపల్ యావర్ రోడ్డును 100 ఫీట్ల విస్తరణ చేయాలని తీర్మానం చేస్తే, కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తాదో అని ఏడాదిన్నర నివేదిక తొక్కి పెట్టి, ఎన్నికల్లో లబ్ది కోసం యావర్ రోడ్డు విస్తరణ తెరపైకి తెచ్చారు అని మాజీ మంత్రి అన్నారు. 100 ఫీట్ల విస్తరణ చేయాలని ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను టౌన్ ప్లానింగ్ 2017 జూన్ లో ప్రభుత్వానికి సమర్పించారు అని జీవన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలు జాప్యం చేశారు అని 2021 జూన్ 14న 100 ఫీట్ల కోసం జిఓ 94 ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని మాజీ మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన రెండేళ్ల తర్వాత 2023 ఆగస్టు లో టీడీఆర్ తెర పైకి తీసుకువచ్చారని పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఎందుకు వవిస్తరణ చేయలేదు అని ప్రశ్నించారు. యావర్ రోడ్డు విస్తరణ చేపట్టడం మీ బాధ్యత కాదా.. అని జగిత్యాల ఎమ్మెల్యే మాజీ మంత్రి నిలదీశారు.

**పెట్రోల్ బంక్ పేరిట ఆక్రమణ చేసి నిర్మించిన భవనాలు తక్షణమే తొలగించాలి :** మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు,ఆక్రమణలు తొలగించాలని అధికాలకు లేఖా రాస్తే ప్రజలకు ఇచ్చే నోటీస్ లో కూడా నా పేరు పెట్టారు అని అయినా ఆక్రమణలుమాత్రం తొలగించలేదనిమాజీమంత్రి అన్నారు. పెట్రోల్ బంక్ ఆక్రమణలు తొలగించడం శాసన సభ్యుడికి సంబంధం లేదా...? ఆక్రమణలు తొలగించాల్సిన బాధ్యత లేదా..? మాజీ మంత్రి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు .కొత్త బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఆక్రమణలకు కోర్టు చట్టబద్ధత కల్పించ లేదు. మున్సిపల్ చర్యలు చేపట్టాలి అని పేర్కొంది. కిబాల ఒరిజినల్ డాక్యుమెంట్ సమర్పించకపోవడంతో ఎటువంటి టైటిల్ లేదు అని కోర్టు స్పష్టంగా పేర్కొందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉంది కాబట్టే.. కండువా కప్పుకొని మాట్లాడుతున్న మాజీ మంత్రి : జగిత్యాలలో వాణిజ్య సముదాయాలు నిర్మించడంతో మున్సిపల్ కు ఏటా రెండు కోట్ల ఆదాయం సమకూరుతుంది. ఎమ్మెల్యేగా ముందుగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన భవనాలు అక్రమ నిర్మాణాలు తొలగించాలి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేందర్, కాంగ్రెస్ నాయకులు పుప్పాల అశోక్, బండ శంకర్, సర్పంచులు శీలం సురేందర్, నల్ల కవిత స్వామి రెడ్డి, జగిత్యాల నియోజకవర్గ, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేస్తాం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** గ్రామపంచాయితీలకు నిధులు మంజూరు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని మండలంతో పాటుగా వీర్నపల్లి,గంబీరావుపేట సర్కిల్ గ్రామపంచాయితీలకు అద్యక్షులు దొమ్మటనర్సయ్య విలేకరుల ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు.చిన్నపంచాయితీలకు 20లక్షలు,మేజర్ పంచాయితీలకు నలభై లక్షలు మంజూరికై కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో సద్దిల క్ష్మారెడ్డి,మెండెశ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు. నియోజకవర్గం నుండి సీఎం దగ్గర మార్చి బడ్జెట్ 15కోట్ల నుండి నిధులు కోరతామని నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహెందర్‌రెడ్డి ప్రయత్నం చేస్తారని హామినిచ్చారని పేర్కొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి

## ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవలు అందిస్తున్నామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలు చేసి రోగుల ప్రాణాలు కాపాడుతూ, వారికి ఆర్థిక భారం జరగకుండా వైద్యం అందిస్తున్నామని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లాలో వెన్నెంపల్లి గ్రామానికి చెందిన 29 సంవత్సరాల మహిళలకు గత కొంత కాలంగా కడుపులో కుడి వైపు తీవ్రమైన నొప్పితో గ్లాడ్ బ్లాడర్ లో 14 mm స్టోన్ తో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం జరిగిందనీ, ఇది వరకే ఆమెకు 4 పెద్ద ఆపరేషన్లు జరిగాయనీ, దీని వల్ల చేయబోయే ఆపరేషన్ క్లిష్ట తరంగ ఉంటుందనీ,సదరు పేషెంట్ కి అన్ని జాగ్రత్తలు తీసుకొని డా. అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, ఈ సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ స్వాతి మరియు డాక్టర్ భవాని లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయనీ, ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 'ఆశా'ల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం / చందుర్తి :** ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల ఆశా కార్యకర్తలు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరసన తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పనికి తగిన వేతనం ఇవ్వకుండా ఆ శా కార్యకర్తలను మోసం చేస్తోందని ఆ శా కార్యకర్తల మండల అధ్యక్షురాలు చిర్రం గా యత్రి అన్నారు. ఆశా కార్యకర్తలు గడ్డం జ్యోతి, మమత ,పొన్నంరేణుక,అరుణ,లక్ష్మి ,సుజాతపాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల వన్ డే కిసాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులచే వన్ డే కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం రోజున ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు మట్టిలోంచి పంటను ఎలా తీస్తారో విద్యార్థులకు అనుభవపూర్వకంగా తెలియజేయడానికి కనగర్తి గ్రామంలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.అక్కడ విద్యార్థులు వరి నాట్లు ఎలా వేస్తారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అక్కడ ఉన్న రైతులను ప్రశ్నిస్తూ వ్యవసాయ పనులు ఏ విధంగా సాగుతాయి, నాట్లు వేసే సరైన సమయం ఏమిటి, నారు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు ఉన్న వివిధ దశలు, ఆ దశల్లో ఎదురయ్యే కష్టాలు వంటి అనేక విషయాలను వివరంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఏర్పాటు చేయగా, కరస్పాండెంట్లు రజనీ దేవి, కుమారస్వామి, అలాగే అలేఖ్య, ఆకుల అజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయని రాచర్లబొప్పాపూర్ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.పోటీపరిక్షలకు అన్ని రకముల పుస్తకాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి,చంద్రారెడ్డి వార్డుసభ్యులున్నారు.

# ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆదివాసీల మహాధర్నా




**ప్రజాపక్షం/ఆదిలాబాద్/నిర్మల్ :** కొమురం భీమ్ కాలనీకి చెందిన ఆదివాసీలను కులం పేరుతో దూషిస్తూ, చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ వ్యాపారులైన కల్లెం భుమారెడ్డి, తిప్ప నారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్, మరో ప్రముఖ న్యాయవాది గత కొంతకాలంగా ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వీరు రాత్రి సమయాల్లో కార్లలో వచ్చి,కాలనీలోని స్త్రీ పురుషులను అసభ్య పదజాలంతో దూషిస్తూ,గుడిసెలు ఖాళీ చేయాలని, లేదంటే ప్రాణాలతో ఉంచబోమని బెదిరిస్తున్నాట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలోనే ఈ విషయమై జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసినప్పటికీ,నిందితులు మళ్లీ అదే తరహాలో రెచ్చిపోతున్నారని వారు మండిపడ్డారు.నిందితులపై 302 సెక్షన్ తో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని,వారు కబ్జా చేసిన ప్రభుత్వ భూములను కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు.ఆదివాసీలు నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని,అలాగే కాలనీలో విద్యుత్, తాగునీరు, రోడ్లు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్,జిల్లా అధ్యక్షుడు పెందుర్ దాది రావు,ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, మహిళా సంఘం నాయకురాళ్లు గోడం రేణుక, ఉయిక ఇందిర, విద్యార్థి సంఘం నాయకులు పేందర్ సంతోష్,సలాం వరుణ్, కనక గణేష్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు దర్శనాల మల్లేష్(సిపిఎం), సిర్గా దేవిందార్(సిపిఐ), గద్దల సంకర్(బిఎస్పీ), మడావి గణేష్(పిడిఎస్‌యు), స్థానిక సర్పంచ్‌లు, ఆదివాసి పటేళ్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసను వ్యక్తం చేశారు.

# పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ : అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ అగ్రవాల్ మాట్లాడుతూ, డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, అటవీ శాఖ అధికారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు హాజరైవేడుకల్లో భాగంగా జి.ఎం.కార్యాలయంలో రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేశారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూసింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ వేడుకల్లో ప్రాతినిధ్య సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు ప్రవీణ్ వి ఫాంటింగ్, జే.రాజశేఖర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, సుదర్శనం, బి.వి. సత్య నారాయణ, మురళి కృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేశ్వరి, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాలనాయకులు,ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి :ఇన్‌చార్జి కలెక్టర్ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే విద్యాలయంలో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు.

# ఆటో డ్రైవర్లకు చల్మెడ ఆరోగ్య బీమా



**ప్రజా పక్షం / వేములవాడ టౌన్ :** వేములవాడ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్ సోదరులకు బాసటగా నిలిచింది చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన కేంద్రం. ప్రమాద బీమాతో కేటీఆర్ ముందడుగు వేస్తే.. ఆటో డ్రైవర్ల కోసం నేనున్నానంటూ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు మరొక అడుగు ముందుకు వేశారు. ఆరోగ్య భీమా అందజేసి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న కోనరావుపేట, రుద్రంగి, చందుర్తి, వేములవాడ అర్బన్ రూరల్ మండలాలలో గల ఆటో డ్రైవర్ సోదరులకు ఆరోగ్య భీమా కార్డులను మంగళవారం స్వయంగా చెల్మెడ లక్ష్మీ నరసింహారావు వారి చేతుల మీదుగా అందజేశారు. పట్టణంలోని మొదటి బైపాస్ రహదారుల గల శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ సోదరులకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.. 6 గ్యారంటీలు అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్ల ఉపాధికి అడ్డుకట్ట వేసి మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేసి వారి జీవనోపాధిని ఆగమ్య గోచరంగా మార్చడంతో ఆటో డ్రైవర్లు తమ ఆటోలకు నెల నెల వాయిదాలు కట్టడానికి కూడా వారి కష్టం కావడంతో వారి కష్టాన్ని చూసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గొప్ప ఆలోచనతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద భీమను ఉచితంగా పార్టీ తరపున అందజేశారు. ఇటీవల కేటీఆర్ గారు తెలంగాణ భవన్ లో ఆత్మీయ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు ఆటో డ్రైవర్ అన్నలకు కార్డులను గ్రూప్ ఇన్సూరెన్స్ చేసి అందజేశారు. దీనికి మరింత తోడ్పాటు అందించడమే కాకుండా నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్ సోదరుల ఆరోగ్యం బాగుండాలని దృఢ సంకల్పంతో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా వారికి జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించి వారికి ఆరోగ్య భీమాను చేసి ఆత్మీయ భరోసా పేరిట డ్రైవర్ సోదరులతో కార్యక్రమం నిర్వహించి కార్డులను అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఇద్దరు బిడ్డలు చిన్నప్పుడు వాళ్లను ఒక ఆటో లో స్కూల్ కి పంపించేవాడిని... అప్పుడు ఆటో డ్రైవర్ ఎంతో విశ్వాసంతో నా బిడ్డలను పాఠశాల వరకు పంపించి మళ్లీ తిరిగి తీసుకొచ్చేవాడు. ఆటో డ్రైవర్ అంటేనే విశ్వసనీయత కూడిన వ్యక్తిగా మన కుటుంబ సభ్యుడిగా ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ ఆటో యూనియన్ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, జిల్లా అధ్యక్షులు ఆలె శ్రీనివాస్, ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థం రాజు, నిమ శెట్టి విజయ్, మారం కుమార్, గోస్కుల రవి, దేవయ్య, కనకయ్య, క్రాంతి,చందు, వెంగళ శ్రీకాంత్ గజానందరావు ముద్రకోల వెంకటేష్, కె.వి మహేష్ రెడ్డి, అఖిల్, అంజద్ పాషా తదితరులు ఉన్నారు.

## ఓర్వలేక ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు



**ప్రజాపక్షం /గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గంలో గత రెండేళ్ల కాలంలో రూ.వెయ్యి కోట్లతో చేపడ్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌పై తప్పుడు ఆరోపణలను బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని, రానున్న రోజుల్లో వీరికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన విలేఖరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ప్రజల మీద తమకు ప్రేమ ఉన్నదనే విధంగా మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు వారి పాలనలో ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా వారు పాలన సాగించిన విషయం గుర్తించిన ప్రజలు వారిని ఎన్నికల్లో ఓడించారన్నారు. వ్యక్తిగత విమర్శలకు వెళ్లకుండా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు రావాలని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో నాయకులు ఈదునూరి హరిప్రసాద్, ఇస్సంపల్లి అంజుల్, అప్పాసి శ్రీనివాస్, బొద్దుల శంకర్, ఎండి.మోహిన్, సాధు రమేష్, ఎండి.తాజ్‌బాయ్, ఎండి.జబ్బార్, ముంతాజ్, ఎండి.యూసుఫ్‌ఖాన్,లు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఓదెలు ఎన్నిక



**ప్రజాపక్షం/ముత్తారం :** ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,యువజన నాయకులు రాష్ట్ర టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పర్శ ఓదెలు ని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ సమక్షంలో ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడుని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కమాన్ పూర్ ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,కమాన్ పూర్ ఏఎంసి డైరెక్టర్ జాగరి సమ్మయ్య,గ్రామశాఖ ఉపాధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయం లో17 గ్రీజర్లను, భూపతిపూర్ లోని జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో23 గ్రీజర్లను ఎమ్మెల్యే విజయరమణ రావు సొంత ఖర్చులతో కొనుగోలు చేసి ఆయా విద్యాలయాలకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఈ రెండు విద్యాలయాల్లో కరెంటు, ప్లంబర్ పనులకు సైతం నిధులను సొంత ఖర్చులు వెచ్చించి సమకూర్చారు. గ్రీజర్లు, ఇతర పనులకు మొత్తం రూ.8 లక్షల మేరకు ఎమ్మెల్యే వెచ్చించారు. చలికాలంలో విద్యార్థులు చన్నీల స్థానాలు చేయకూడదనే ఉద్దేశంతో గ్రీజర్లను పంపిణీ చేసినట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. భూపతిపూర్ విద్యాలయంలో ఫ్యాన్లు, అవసరమైన వంట సామాగ్రి కొనుగోలుకు అప్పటికప్పుడే ఆయన సొంత ఖర్చులను కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. రెండు రోజుల్లో వీటిని సమకూర్చానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్, మండల అధ్యక్షులుచిలుక సతీష్, సర్పంచ్ వీరగోని రమేష్, చిన్నయ్యలు, ఉపసర్పంచ్‌లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలనలో కనీస సౌకర్యాలకు నోచుకోలేక గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పల్లెలకు కొత్త సారథులు రావడంతో ఇక సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం ఆయా గ్రామాల్లో సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తక్షణం చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించారు. వీధి దీపాల మరమ్మతులు, మురుగు కాలువల పూడికతీత, రోడ్ల మరమ్మతులు, తాగునీటి సరఫరా, ఎస్సారెస్పీ కాలువల పూడికతీత, చెట్లు, పొదల తొలగింపు వంటి పనులను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని సమస్యల పరిష్కారానికి పనులు చేపడ్తున్నారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను సభ్యుల ద్వారా గుర్తించి ప్రాధాన్యత వారీగా పనులు చేపట్టాలని నిర్ణయించి గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నారు.

## రైతుపై దాడి చేసిన కాకర్లపల్లి సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కొమురయ్య అదే గ్రామానికి చెందిన సామాన్య రైతు పర్శవెన సమ్మయ్య ను సర్పంచ్ ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయలేదని మంగళవారం ఉదయం తన పొలం వద్ద ఎవరు లెని సమయంలో అతనిపై దాడి చెసి తీవ్రంగా దాడి చేయడం జరిగింది.ఈ విషయములో గ్రామస్తుల అందరూ కలిసి బాధితునితో స్థానిక మంథని పోలీస్ స్టేషన్ లొ ఫిర్యాదు చెసి అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బాధితుడు, గ్రామస్తులు మాట్లాడుతూ.. సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చెసి 24 గంటలు గడవకముందే తెల్లవారు జామున ఒక సర్పంచ్ గుండా లాగా సామాన్య రైతు పై దాడి చెయ్య డం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గా సమస్యలు పరిష్కరించాల్సిన గ్రామ సర్పంచ్ ప్రత్యక్షంగా దాడులకు దిగడం హేయమైన చర్య అని అన్నారు. నాకు వ్యతిరేకంగా గ్రామంలో పనిచేసిన నీతో పాటు అందరి అంతు చూస్తానని బెదిరింపులకు దిగుతున్నాడని అన్నారు. నిన్ను ఎప్పటికైనా చంపేస్తానని హెచ్చరించాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీస్ అధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన సర్పంచి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ గా రాజ్యాంగం ప్రకారం తన విధులు శాంతియుతంగా నిర్వహించాల్సింది పోయి రౌడీ ముఖాలగా వ్యవహరించడం గ్రామంలో ఒక సామాన్య రైతుపై తీవ్రంగా గాయపరిచిన ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామ సర్పంచ్ పై అనర్హత వేటు వేసి సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బూడిద గణేష్, గ్రామస్థులు మెండే రా జయ్య, ఆకుల శ్రీనివాస్, పర్శవెన గట్టయ్య,కన్నెబోయినా ఓదెలు, ఆకుల మల్లయ్య, ఆకుల సాయి, ఎలకుర్తి మహేష్ గ్రామస్థులు ఉన్నారు.

## రహదారులపై మట్టి కుప్పల తొలగింపు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక 32వ డివిజన్ ఎన్‌టిపిసి పట్టణ అంబేడ్కర్ కాలనీలో ఆరు మాసాల క్రితం సెంట్రల్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. పనుల సందర్భంగా రహదారులపై తవ్విన మట్టి కుప్పలను అలాగే వదిలేశారు. ద్విచక్ర వాహనదారులు, కాలినడకన వెళ్లే వారు రహదారులపై మట్టి కుప్పలను దాటుతూ వెళ్లేందుకు ఇబ్బందులకు గురయ్యారు. మట్టి కుప్పలు తొలగించి రహదారులను బాగు చేయాలని రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీకి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి.ఆసిఫ్‌పాషా, స్థానిక నగరపాలక పర్యవేక్షణాధికారి కుమ్మరి సూర్యలు విజ్ఞప్తి చేశారు. దీంతో మంగళవారం నగరపాలక సిబ్బంది మట్టికుప్పలను తొలగించి చదును చేసినట్లు అంబేడ్కర్ కాలనీ అభివృద్ధి కమిటి అధ్యక్షులు పగడపల్లి నారాయణ తెలిపారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని పట్టణంలో విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు నాయకుడు, ఉత్తమ రైతు మూల పురుషోత్తం రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.రైతు లేనిదే రాజ్యం లేదని, అన్నదాతలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డిగంబర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో అమ్ము లక్ష్మీ మంగళవారం ఉదయం మరణించగా గ్రామ సర్పంచ్ సూధాడి రవీందర్ రావు మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్ల సమ్మయ్య, అమ్ము కుమార్, వినోద్, దేవేందర్ తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/గోదావరిఖని :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఈనెల 25 నుంచి 27 వరకు జరగనున్న 8వ తెలంగాణ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీ(సీనియర్ విభాగం)లకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటీ ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.మణికృష్ణ, జి.అనురాగ్, ఆర్.అంకిత్‌చరణ్‌లు ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్ అభినందించారు.

# బిఆర్ఎస్ పాలనలో మండలం అభివృద్ధికి దూరం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం మీదుగా గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంటర్ లైటింగ్ రెండు చోట్ల ఐలాండ్స్ నిర్మాణం చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులు వెచ్చించినట్లు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూరెండు చోట్ల అంబేద్కర్ కూడలి, ఎంపీడీవో కార్యాలయ కూడలిలా వద్ద 50 లక్షలతో ఐలాండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముందుగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశలవారీగా డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపడుతామని అనంతరం ఐలాండ్స్ ఏర్పాటు. చేపడతామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్ మండలంపై సవతి తల్లి ప్రేమను చూపారని ఇక్కడ అభివృద్ధిని విమర్శించి గతంలో పాత తాలూకా గా ఉన్న ఈ ప్రాంతంలో నీ కార్యాలయాలను సైతం తరలించుకు పోయారని పోస్టుమార్టంతో పాటు అప్పటి ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఈ ప్రాంతంలో పాత తాలూకా గా గుర్తించి 1989 90 లో రెండు ఎకరాల స్థలం కేటాయించి ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే దానిని తరలించకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఐబి కార్యాలయంలో ఆర్ అండ్ బి డి ఈ ఆఫీస్ విద్యార్థుల డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం ఏర్పాటు చేస్తే దానిని తరలించారని అన్నారు. ఇలా మండలంలో అనుకూలంగా ఉన్న అన్ని కార్యాలయాలను తరలించాలని పేర్కొన్నారు. ఐబి ఇరిగేషన్ త్రాగునీటి ఆర్డబ్ల్యూఎస్ సెక్షన్ కార్యాలయం నిర్వీర్యం చేశారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గిట్ల ముకుంద రెడ్డి, బిరుదు రాజమల్లు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమను చూపి కార్యాలయాలను తీసుకువచ్చి ఏర్పాటు చేస్తే దాసరి మనోహర్ రెడ్డి వాటిని తరలించుకుపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి,ఉస్తేం గణేష్, మహమ్మద్ రఫీక్, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్, పీకే ప్రభాకర్, ఫరూక్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం / మంచిర్యాల:**భారతదేశం సర్వ మతాలను గౌరవించే గొప్ప లౌకిక ప్రజాస్వామ్య దేశమని శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతా క్లాస్ వేషధారణలో అలరించి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం అరవింద రెడ్డి, కో ఆర్డినేటర్ నాగరాజు, డీన్ నాగేశ్వరరావు, జోనల్ పిఇటి రాజేందర్ రెడ్డి, ఎఒ విలాస్, పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సిర్పూర్ టి :**సిర్పూర్ టీ మండలంలోని ఇడెన్ గార్డెన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో అలరించారు. క్రిస్మస్ సందేశాన్ని ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల ఉత్సాహం, ప్రతిభను చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల్లో స్నేహభావం, సంస్కృతి విలువలను పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం




**ప్రజాపక్షం/బాల్కొండ :**మండలంలోని కిసాన్‌నగర్‌లోని లయన్స్ భవనంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్యులు పుణ్యరాజు 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో చైర్మన్ చాకు లింగం, జ్ఞానసాగర్ రెడ్డి, దినేష్ పటేల్ పాల్గొన్నారు.

## మా కుటుంబానికి న్యాయం చేయండి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మంథని పోలీసులహింస కారణంగా ఆత్మహత్య చేసుకుని గత మూడు నెలల క్రితం మృతి చెందిన శీలం రాజ్కుమార్ అనే యువకుడి కేసులో న్యాయం చేయాలని కోరుతూ, మృతుని తల్లి శీలం రాజేశ్వరి ఈ రోజు హైదరాబాద్లో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల కోదాడ పట్టణంలో పోలీసుల హింస కారణంగా మృతి చెందిన కర్ల రాజేష్ అనే దళిత యువకుని కేసులో న్యాయం చేయాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన సందర్భంలో, కోదాడ ఘటనలాగే మంథని ఘటన పై కూడా న్యాయం చేయాలని మంద కృష్ణ మాదిగను బాధిత కుటుంబ సభ్యులు కోరారు.గత ఏడాది డిసెంబర్ 8వ తేదీన మంథని ఎస్సై దేగల రమేష్ కొట్టిన దెబ్బల కారణంగా తన కుమారుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, అనంతరం ఈ ఏడాది సెప్టెంబర్ 19న శీలం రాజ్కుమార్ మృతి చెందినట్లు ఆమె తెలిపారు. ఈ ఘటన అనంతరం సంబంధిత ఎస్సై తన మధ్యవర్తుల ద్వారా రూ.5 లక్షలు పంపించి, రూ.100 బాండ్ పేపర్ పై తమ సంతకాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. అదేవిధంగా మృతి చెందిన రోజు రాత్రి ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్ఐలు, భారీ సంఖ్యలో పోలీసు బలగాలతో వచ్చి, తమ కుల సంప్రదాయం ప్రకారం పెళ్లి కాని యువకుడిని బొందపెట్టే ఆచారం ఉన్నప్పటికీ, బలవంతంగా ఇంట్లోనే పోస్టుమార్టం నిర్వహించి, అదే రాత్రి గోదావరి తీరంలో శవాన్ని దహనం చేయించారని బాధితురాలు విలపిస్తూ మంద కృష్ణ మాదిగకు వివరించారు.జరిగిన ఘటనల పై పూర్తి ఆధారాలతో అక్టోబర్ 145 తెలంగాణ రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినప్పటికీ, విచారణ చేపట్టకుండా జాప్యం చేస్తూ రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వరకు ఫిర్యాదును కేవలం ఫార్వర్డ్ చేస్తూ, రాజకీయ నేతల జోక్యంతో రోజుల తరబడి నిర్లక్ష్యం వహించారని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మృతుని తల్లి శీలం రాజేశ్వరి, సోదరి అలేఖ్య, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, హైకోర్టు న్యాయవాదులు డి. అంబేద్కర్, ఇనుముల సత్యానారాయణ, ఎం.ఆర్.పీ.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే ఈ కేసు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లో, గౌరవ హైకోర్టులో పెండింగ్ లో ఉండగా, తాజాగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోదాడ కర్ల రాజేష్ మృతిపై పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపట్టిన ఎం.ఆర్.పీ.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వద్దకు మంథని బాధిత కుటుంబం రావడం మంథని ప్రాంతంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది.

## అసత్య ప్రచారాలు తగదు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గం 2018 శాసనసభ ఎన్నికల్లో మక్కన్‌సింగ్ నా బాల్య మిత్రుడు, ప్రాణ స్నేహితుడు, మంచోడు అని అతడిని గెలిపించాలని స్వయంగా ప్రచారం చేసి ప్రజలను కోరిన నువ్వు నేడు ఎమ్మెల్యేగా గెలిచిన మక్కన్‌సింగ్ మంచివాడు కాదొంటూ దుష్ప్రచారం చేస్తూ, ఆరోపణలు చేయడం ద్వారా నీ స్వార్థ రాజకీయ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారంటూ బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరిపై అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు మిత్రుడైన మక్కన్‌సింగ్ నేడు నీకు శత్రువు ఏలా అయ్యాడని ప్రశ్నించారు. మంగళవారం టిటిఎస్ అంతర్గాంలోని మాజీ సర్పంచి దివంగత చింతల ప్రశాంత్ ఇంటి అవరణలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ సింగం కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఒ.బి.సి.సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ, పూటకో పార్టీ మార్చుతూ తన పబ్బం గడుపుకుంటున్న కౌశిక హరి ఊసరవెల్లి లాంటి వాడన్నారు. బిఆర్ఎస్ పాలనలో పాత సచివాలయాన్ని కూల్చి కొత్త సచివాలయాన్ని నిర్మించలేదా? అన్న ప్రశ్నించారు. గోదావరిఖని, ఎన్‌టిపిసి, రామగుండం ప్రాంతాల్లో కూల్చివేతలు ఎందుకు చేపట్టున్నారనే విషయాన్ని ప్రజలు గుర్తించి ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌ను అభినందిస్తున్నప్పటికి, బిఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనుల వల్ల లక్షలాది మంది ప్రజలకు ఎంత మేలు జరగనున్నదనే విషయమై చర్చకు రావాలన్నారు. మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ, నీ కడుపు నింపుకోవడానికి కార్మిక నాయకుడిగా అవతారం ఎత్తిన నువ్వు ఎంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించావని హరిని ప్రశ్నించారు. డి.సి.సి. ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్ మాట్లాడుతూ, ప్రశాంత్‌ను అంతం చేసింది ఏవరో సమాధానం చెప్పాలన్నారు. నేడు ప్రశాంత్ కుటుంబం రోడ్డు పాలు కావడానికి కారణం కౌశిక హరి అని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంద్రు హన్మాన్‌రెడ్డి, నాయకులు చింతల ప్రసన్న, ఒల్లెపు స్వామి, మగ్గిడి రాకేష్, ఎండి.గౌస్‌బాబా, గొర్రె చందు, జూల లింగయ్య, బానాల బుజ్జిబాబు, నాగరాజు, జూల రవి, రాజ్‌కుమార్ యాదవ్, పైడిపల్లి ప్రసాద్‌గౌడ్, ఊరేటి మహేష్, పెండ్యాల వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో జపాన్ షిటోరియు షికోకాయ్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ముత్తారం :** హనుమకొండలోని గిరిజన భవన్ లో నిర్వహించిన అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో మంథని జపాన్ షిటోరియు షికోకై కరాటే ఇంటర్నేషనల్ శిక్షకులు కావేటి సమ్మయ్య, జడగల శివాని ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కేసరి సంతోష్ సహకారంతో మంథని, దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సబ్ జూనియర్ క్యాడిట్ జూనియర్ కథ, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారు. మంథని విద్యార్థులు మాచర్ల శివ, జోగుల అభిరామ్, వాసంశెట్టి ఉదయ్, జడగల మనశ్వి బంగారు పథకాలు సాధించగా ముత్తారం మండలం దర్యాపూర్ ఆదర్శ పాఠశాల బాలికలు 13 బంగారు, 10 వెండి, ఒక కాంస్య పథకాలను కైవసం చేసుకున్నారు. పథకాలు సాధించిన వారిని షిటోరియు సికోకాయ్ కరాటే ఇండియా, కియో అధ్యక్షులు భరత్ శర్మ, తెలంగాణ షిటోరియు సికో కాయి రిప్రెసెంటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే దు అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, షిటోరియు సికో కాయ్ కరాటే కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి, ఇన్స్టక్టర్స్ నాగలి రాకేష్, రామ్ శెట్టి జయకృష్ణ, కావేటి శివ గణేష్ లు అభినందించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హాజరైన ఇణ్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ముందస్తు క్రిస్మస్ వేడుకలు సిరిసిల్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణం బీవై నగర్ లోని బేతెస్థా బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి రూ. రెండు లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన చర్చిల్లో రంగులు, విద్యుత్ దీపాల అలంకరణకు రూ.30 వేలు మంజూరు చేస్తుందని తెలిపారు. పండుగ నేపథ్యంలో ప్రేమ, సంతోషం పంచాలని పేర్కొన్నారు. అందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పలు చర్చిల ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌టౌన్:**నగరంలోని సెయింట్‌పాల్స్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ లీనా ప్రియదర్శిని ,పాఠశాల చైర్మన్ రాజ్ కుమార్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. వేడుకలు క్రిస్మస్ కేరల్స్‌తో ప్రారంభమయ్యాయి. పాఠశాల గాయకబృందం ఆలపించిన క్రిస్మస్ గీతాలు ఆధ్యాత్మికతమైన ఆనంద వాతావరణాన్ని సృష్టించాయి. పాఠశాల ప్రాంగణాన్ని క్రిస్మస్ చెట్లు, నక్షత్రాలు, రంగురంగుల ఆలంకరణలతో సుందరంగా అలంకరించారు. విధ్యార్థులు నాటికలు, సమూహ నృత్యాలు, ఒంటరి నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రేమ, శాంతి పంచుకోవడం వంటి క్రిస్మస్ సందేశాన్ని తెలియజేశారు. నాటికలు నైతిక, సామాజిక విలువలను ప్రతిబింబించాయి. ఈ సంధర్భంగా డా.షాలిని విధ్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. చైర్మన్ రాజ్‌కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయులు, విధ్యార్థుల కృషిని అభినందించారు.

**ఎల్లారెడ్డిపేట:**మండలకేంద్రంలోని ఇండిపెండెంట్ బాప్టిస్టు చర్చిలో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం సిరిసిల్లా ఆర్డీవో వెంకటేశ్వరరావు ముఖ్యఅథితిగా హజరయ్యారు.జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫిసర్ భారతి,ఎస్సీ కార్పోరేషన్ ఏడి స్వప్న,సర్కిల్‌ఫాస్టర్ అసోసియేషన్ కుమ్మరిరాజేష్ మాట్లాడుతూ క్రిస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడిచి అందరికి ఆదర్శంగా ఉండాలని తెలియచేశారు.కార్యక్రమంలో ఏఎంసీ సబేరబేగం,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దొమ్మాటనర్సయ్య,గౌస్,లక్ష్మారెడ్డి,ఫాస్టర్లు,క్రైస్తవులు ఉన్నారు.